పోలీసులు దృఢంగా ఉండాలి: సీపీ

మామిళ్లగూడెం, జనవరి 19 : మానసికంగా, శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే విధులను సక్రమంగా నిర్వర్తించగలమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. సిటీ ఆర్మ్డ్ పోలీస్ సిబ్బందికి 15రోజులపాటు జరిగే మొబలైజేషన్ కార్యక్రమాన్ని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్‌శాఖలో క్రమశిక్షణ కీలకమన్నారు. అడిషనల్ డీసీపీలు ప్రసాద్‌రావు, కుమారస్వామి, ఏసీపీ నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, తిరుపతి, సురేశ్ పాల్గొన్నారు.

60 వాహనదారులకు జరిమానా..

నిబంధనలు ఉల్లంఘించిన 60 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి యజమానులకు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని పలు కూడళ్లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ సీఐ అశోక్, ఎస్సై రవి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, జనవరి 19 : గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని అదనపు కలెక్టరు డి. మధుసూదన్‌నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షించారు. జిల్లా అధికారులు వీవీ అప్పారావు, శ్రీనివాసు, జ్యోతి, సుమ, శ్రీనివాసులు, కె.సత్యనారాయణ, నవీన్‌బాబు, కె.శ్రీరామ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్ డెలివరీ గడువులోగా పూర్తిచేయాలి..

ఖమ్మం, జనవరి 19 : మిల్లర్లకు నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. 31నాటికి ఎఫ్‌సీఐకి డెలివరీ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. శ్రీలత, రంగప్రసాద్‌నాయక్, బొమ్మా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Gogulamudi Satyanarayana Reddy,** S/o Narsareddy, aged : 3 years; occ: Private Employee, R/o: H.No. 3-58/2, Patha Karayagudem village, Penuballi mandal, Khammamm District, is creating mortgage against his property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Bulding bearing H.No. 4-46 with plinth area of 875 Sq.Feet along with its house site to an extent of 605 Sq.yards along with electricity connection No. 458 and water tap connection situated at Patha Karayagudem village, Karayagudem GP, Penuballi mandal, Khammam district and SRO Sathupally is bounded by : **East :** Rice Mill and Grampanchayath Road - 72 feet, **West :** place of Rachabanti Nageswara Rao - 72 Feet, **North :** House of Sivareddy - 75.6 feet, **South :** House of Kommineni Krishna Rao - 75.6 feet.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278

Kothagudem
Dt: 05-01-2024

నేడు, రేపు దంత వైద్యుల సదస్సు

ఖమ్మం సిటీ, జనవరి 19 : ఖమ్మంలోని ఎస్ఆర్డీజీ స్కూల్‌లో శని, ఆదివారాల్లో ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడీఏ) ఆధ్వర్యంలో రాష్ట్ర దంత వార్షిక సదస్సు నిర్వహిస్తున్నామని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కుతుంబాక శ్రీరామ్, సెక్రెటరీ డాక్టర్ నాగుబండి కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్‌రెడ్డి హాజరుకానున్నారని వెల్లడించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **అల్లు నిఖిల్, వయస్సు** : 22 సం॥లు, తండ్రి : **వెంకట సత్యనారాయణ, వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 11-8-285, శ్రీరాంనగర్, నియర్ పెవిలియన్ గ్రౌండ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఖమ్మం సర్వే నెం. 213/AA& 223 మింజామలే, భాళీ స్థలం, ప్లాటు నెం. 30 పార్టు (తూర్పు భాగము) గల విస్తీర్ణం : 133-34 చ॥గ॥ = 111-48 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్** : 10025/2023 గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 21, **పడమర** : ప్లాటు నెం. 30 పార్టు, **ఉత్తరం** : 33'-0'' వెడల్పు గల ప్రహాజుడు రోడ్డు, **దక్షిణము** : ప్లాటు నెం. 31.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **Kallur Branch** Rep. by its Branch Manager it is stated that one **Kota Naga Saideswara Rao,** S/o (Late) Nahabhushanam, aged : 20 years; R/o: H.No. 9-11/1, Main Road, Madhira Town and Mandal, Khammamm District, is creating mortgage against his property shown below as surety for the proposed loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 278.46 Sq.feet bearing H.No. 2-54/1 (Assessment No. 459) and ACC house with a plinth area of 235.22 along with its house site to an extent of 139.92 Sq.yards, situated at Konda Kodima Village and GP. Wyra mandal, Khammam district, SRO Wyra bounded by : **East :** GP Road, **West :** Place of T.Yohasuva, **North :** Houses of M.Venkamma, **South :** House of M.Bhagyamma 2-59.

P. GANESH BABU
ADVOCATE, KOTHAGUDEM
Cell: 9849246278

Kothagudem
Dt: 05-01-2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323057

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

బౌద్ధ స్తూపం పనుల్లో పురోగతి ఏదీ ?

నేలకొండపల్లి పర్యటనలో ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

కూసుమంచి (నేలకొండపల్లి), జనవరి 19: నేలకొండపల్లి మండలంలో కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులను పరుగులు పెట్టించారు. ప్రాచీన కట్టడమైన బౌద్ధస్తూపం వద్ద రూ.90 లక్షలతో జరుగుతున్న పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పనులు ఆరు నెలల కిందట ఎలా ఉన్నాయో ఇప్పుడూ అలానే ఉన్నాయంటూ ఆగ్రహించారు. పనుల్లో పురోగతి లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంట్రాక్టర్లను ఎందుకు ప్రశ్నించలేదని జేఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచి పనులు వేగంగా జరగకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. వైద్యుల పోస్టులు భర్తీ చేసి, సిబ్బందిని నియమించాక కూడా వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రి వివరాలు, వైద్య సేవల గురించి వైద్యురాలు మంగళను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు, పేషంట్ల గదులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వైద్యులను పలు సూచనలు చేశారు. ఈ ఆసుపత్రి 24 గంటలూ పనిచేయాలని, ఉదయం 9 నుంచి సాయిత్రం 4 వరకు అందరూ విధుల్లో ఉండాలని, ఆ తరువాత ఒక వైద్యుడు తప్పని సరిగా డ్యూటీలో ఉండాలని ఆదేశించారు. అనంతరం స్థానిక జూనియర్, డిగ్రీ కళాశాలలను పరిశీలించారు. అక్కడ అధ్యాపకులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలు మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. తరువాత భక్తరామదాసు ధాన్య మందిరాన్ని సందర్శించారు. అక్కడి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి అధికారులతో ఆయన మాట్లాడుతూ.. త్వరలో అధ్యయనోత్సవాలు జరగనున్నందున ఆడిటోరియం పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి పాల్గొన్నారు.

ఎన్నికలకు ఓటర్ల జాబితా రూపొందించాలి..

మామిళ్లగూడెం, జనవరి 19 : త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఓటరు జాబితాను రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు వడ్డీలేని రుణాలు

మార్కెటింగ్‌శాఖ జేడీ మల్లేశం

అధికారులకు సూచనలిస్తున్న జేడీ మల్లేశం

ఖమ్మం వ్యవసాయం, జనవరి 19 : మిర్చి రైతులను ఆదుకునేందుకు రైతుబంధు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మార్కెటింగ్‌శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ మల్లేశం తెలిపారు. శుక్రవారం ఆయన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి మిర్చియార్డులో జరుగుతున్న క్రయ విక్రయాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది వరంగల్ రీజియన్ పరిధిలో మిర్చి సాగు గణనీయంగా పెరిగిందన్నారు. వర్షాలకు అన్నిరకాల మిర్చిపంట ఉత్పత్తులు నాణ్యత కోల్పోయినట్లు తెలిపారు. దీనికితోడు నేటివరకు తేజారకం పంటకు సంబంధించి ఎగుమతులు ప్రారంభంకాలేదన్నారు. దీంతో మార్కెట్లో గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం స్వల్పంగా ధర తగ్గిందన్నారు. కొద్దిరోజుల్లో చైనా, వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలకు ఎగుమతులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, తద్వార ధరలు పెరుగనున్నట్లు తెలిపారు. రైతులు పంటను పూర్తిగా ఆరబెట్టి కోల్డ్‌స్టోరేజీలో నిల్వ చేసుకున్నట్లైతే పంట ఉత్పత్తులకు అనుగుణంగా వడ్డీలేని రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండ్రోజుల్లో మార్కెట్ కమిటీకి పూర్తి సెక్రటరీతోపాటు ఇతర ఉద్యోగులను నియమించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం, గ్రేడ్-టూ అధికారి బజార్, అసిస్టెంట్ సెక్రటరీ వజీరుద్దీన్, ఉద్యానశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రమణ, ఉద్యానశాఖ టెక్నికల్ ఆఫీసర్ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన జయంతి వేడుక

ఎర్రుపాలెం, జనవరి 19: మండలంలోని జమలాపురంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం యోగి వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వేమన పద్యాల పఠన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

బోనకల్లు రైల్వేస్టేషన్ కన్సల్టెన్సివ్ సభ్యుల నియామకం

బోనకల్లు, జనవరి 19: బోనకల్లు రైల్వేస్టేషన్ కన్సల్టెన్సివ్ మెంబర్లుగా బోళ్ల భిక్షపతి, గుగులోతు నాగేశ్వరరావు, వీరపునేని అప్పారావు, తాల్లూరి సురేశ్ నియమితులయ్యారు. వీరి నియామక ఉత్తర్వులను సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ఆర్ మూర్తి నియామకపు ఉత్తర్వులను బోనకల్లు రైల్వేస్టేషన్లకు పంపారు. కాగా, ఆయా నియామక పత్రాలను స్థానిక స్టేషన్ మాస్టర్ శుక్రవారం సదరు సభ్యులకు అందజేశారు.

స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా నాగరాజు

వైరా టౌన్, జనవరి19 : స్వేరో నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరన్న ఆధ్వర్యంలో ఖమ్మం హెడ్ క్వార్టర్స్‌లోని బీసీ జేఏసి ఆఫీసులో స్వేరో నెట్‌వర్క్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఖమ్మం జిల్లా నూతన స్వేరోస్ నెట్‌వర్క్ అధ్యక్షుడిగా గద్దల నాగరాజును ఎంపిక చేసి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య అందజేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి: ఎంవీఐ

మాట్లాడుతున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్

వైరాటౌన్, జనవరి 19 : వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భ్రద్రతపై అవగాహన ఉండాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ కోరారు. బాలికోన్నత పాఠశాల లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో రోడ్డు భద్రత వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఫిబ్రవరి15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే 100కు ఫోన్ చేసి గాయపడ్డ వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు: ఎస్సై

కల్లూరు, జనవరి 19 : చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారులు పుట్‌పాత్‌కు నిబంధనలు అతిక్రమించొద్దని ఎస్సై రఘు సూచించారు. కల్లూరులో పుట్‌పాత్ వ్యాపారులతో ఎంపీడీవో రవికుమార్‌తో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం నాటికి పుట్‌పాత్‌పై వ్యాపారం చేసే చిరువ్యాపారులు పుట్‌పాత్‌కు, రోడ్డుకు దూరంగా వ్యాపారాలు సాగించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి పుట్‌పాత్, రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో ఈవో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో వసుంధర జ్యూయలర్స్ ఎగ్జిబిషన్

ఖమ్మం, జనవరి 19 : హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-45లోని బంగారు, డైమండ్ నగల వ్యాపార సంస్థ వసుంధర జ్యూయలర్స్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని హోటల్ గ్రాండ్ గాయత్రిలో ఈ నెల 20, 21వ తేదీలు శనివారం, ఆదివారం బంగారు నగల అమ్మకాల ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ ఏజీఎం జ్ఞానేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి వసుంధర జ్యూయలర్స్ సంస్థ నాణ్యత గల బంగారు, డైమండ్ నగల అమ్మకాలతో కస్టమర్ల ఆదరాభిమానాలు పొందుతూ తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మందికి నమ్మకమైన వ్యాపారసేవలను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖమ్మం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాలిటెక్నిక్ ఫలితాల్లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 19 : నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాల విద్యార్థులు పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో టెన్ జీపీఏతో సత్తా చాటారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఉజ్వల, ఓస్మా, తేజశ్రీ, ఉమేష్‌చంద్ర, సోఫియా, సంజయ్, షాహిద్, యతీశ్వర్, నికిల్‌సాయిరామ్ టెన్ జీపీఏతో రాణించారన్నారు. మరో పదిమంది 9జీపీఏ పైన మార్కులతో ప్రతిభ కనబర్చారని వివరించారు. విద్యార్థులను చైర్మన్‌తోపాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, ప్రిన్సిపాల్ రాజుకుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

వేంసూరు, జనవరి19 : పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన అడసర్లపాడు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. రూరల్ సీఐ హనుక్, స్థానిక ఎస్సై వీరప్రసాద్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అడసర్లపాడు గ్రామానికి చెందిన నక్క మధు (42) అదేగ్రామానికి చెందిన ఓ రైతు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా బంధువులు తిరువూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

అడవి గేదె మృతిపై విచారణ

సత్తుపల్లి రూరల్, జనవరి 19 : విద్యుదాఘాతంతో అడవిగేదె మృతి చెందిన సంఘటన రేగళ్లపాడు అటవీప్రాంతంలో చోటుచేసుకున్నది. ఎఫ్‌డీవో మంజుల తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ప్రభుత్వం గిరిజనులకు ఆర్ వోఆర్ పట్టాలు పంపిణీ చేయడంతో పట్టాదారులు వారి పంట సరిహద్దుల చుట్టూ అడవి జీవాలు రాకుండా, పంట పాడవకుండా ఉండేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసుకున్నారు. అటుగా వచ్చిన తీగలకు తగిలి షాక్‌కు గురై మృతిచెందింది. అటవీశాఖ అధికారులు విద్యుత్ వైర్లు ఎవరు అమర్చారనే దానిపై విచారణ నిర్వహిస్తున్నారు. విచారణ చేసిన వారిలో అటవీశాఖ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్, ఎఫ్ఆర్‌వో స్నేహలత, డీఆర్‌వో నాజూబీ, అటవీ సిబ్బంది ఉన్నారు. అనంతరం అటవీశాఖ అధికారుల సమక్షంలో అడవిగేదె కళేబరాన్ని ఖననం చేశారు.

22 వరకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు

వేంసూరు, జనవరి19 : త్వరలో జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఈ నెల 22 వరకు పట్టభద్రులు అవకాశం ఉందని తహసీల్దార్ కరుణశ్రీ తెలిపారు. బీఎల్‌వోలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నమోదు చేసుకున్న వారూ తిరిగి నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఇన్‌చార్జి ఎంవో డీడీవో పవర్స్ రద్దు

వేంసూరు, జనవరి19 : ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ డీడీవో పవర్స్‌ను రద్దు చేస్తూ డీఎంహెచ్‌వో ఉత్తర్వులు జారీ చేశారు. మెడికల్ ఆఫీసర్ ఇందుప్రియాంక డీడీవో పవర్స్‌ను పెనుబల్లి మండలం లంకాసాగర్ పీహెచ్‌సీకు చెందిన మెడికల్ ఆఫీసర్ చింత కిరణ్‌కుమార్‌కు ఇచ్చారు. వాటిని రద్దు చేసి తిరిగి ఆ బాధ్యతను వేంసూరు మెడికల్ ఆఫీసర్ ఇందూప్రియాంకకు పూర్తి స్థాయి డీడీవో పవర్స్ కల్పిస్తూ డీఎంహెచ్‌వో శుక్రవారం ఆదేశాలిచ్చారు.

23 నుంచి సదరం క్యాంపులు

ఖమ్మం సిటీ, జనవరి 19 : ఈ నెల 23వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు సదరం క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు అర్హత పత్రాలను జారీ చేయనున్నట్లు జిల్లా ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు : ఎఫ్‌డీవో

అటవీ జంతువులను వేటాడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేదిలేదని, వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఎఫ్‌డీవో మంజుల హెచ్చరించారు. అటవీ జంతువుల వేటలో ఎవరినీ వదలబోమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

అటవీ అధికారులను అడ్డుకున్న గిరిజనులు

సత్తుపల్లి రూరల్, జనవరి 19 : పట్టా భూమి కలిగి ఉండి వ్యవసాయం చేసుకుంటున్న తమ భూముల్లో అటవీ అధికారులు దౌర్జన్యంగా ట్రంచ్ వేస్తున్నారంటూ గిరిజనులు శుక్రవారం శుక్రవారం పనులను అడ్డుకున్నారు. దీని వల్ల తమ భూములు నష్టపోయామని అధికారులు న్యాయం చేయాలని ట్రంచ్‌ను అడ్డుకుని పూడ్చివేశారు.

చిన్నమ్మగూడెంలో ఆరు సిమెంట్ బల్లలు ఏర్పాటు

పెనుబల్లి, జనవరి19 : చిన్నమ్మగూడెంతండాలో లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీ.ఎం.బంజర వారి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు దేశిన్ని శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో రూ.18 వేలు విలువ గల ఆరు సిమెంట్ బల్లలను శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

24న చెకుముకి టాలెంట్ టెస్ట్

కారేపల్లి, జనవరి 19 : పాఠశాలల స్థాయిలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఈ నెల 24న చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి స్థానం సాధించిన వారికి ఈ నెల 27న కారేపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో మండల స్థాయి టెస్ట్ నిర్వహిస్తామన్నారు.

కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల

రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన మంత్రి పొంగులేటి

దీపాదాస్ మున్షీకి బొకే అందిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, జనవరి 19: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి విష్ చేశారు. కాగా, ఇన్‌చార్జిని కలిసిన అనంతరం రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై మంత్రి పొంగులేటి చర్చించినట్లు సమాచారం.

బాధిత కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల

మధిర, జనవరి 19: జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మధిరి మండలంలో శుక్రవారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మాటూరుపేట గ్రామానికి చెంది